ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/ - పేజీలు : 8 సోమవారం 23 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 46



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



హైదరాబాద్
22-11-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి: 01
సంచిక: 54

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# అబద్ధాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

పదేళ్ల మంత్రిగా పనిచేసిన కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెబుతున్నాని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం రేవంత్ నేతృత్వంలో పెట్టుబడుల కోసం, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని అన్నారు. అచిర కాలంలోనే తెలంగాణ అనేక విజయాలు సాధించిందని అన్నారు.

- గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలకు మేం దూరం
- ఉపాధి, ఉద్యోగాల కోసం పెట్టుబడుల వేట
- గతంలో ఇచ్చిన జీవోల ఆధారంగానే భూ కేటయింపులు
- ఎవ్వరికీ భూములు దోచిపెట్టే పరిస్థితి లేదు
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** గత ప్రభుత్వం మాదిరిగా అడ్డగోలుగా జీవోలు, చెల్లింపులు చేయడం లేదని, వారి హయాంలో ఏం చేసినా దాని వెనుక ఓ మతలబు ఉండేదని ఆరోపించారు. శు క్రవారం

2లో



## ట్రేడ్ లైసెన్స్ ఫీజులో మోసం

అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు నోటీసులు



### రైతుల ఆత్మహత్యపై
## స్పందించరేం

ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు పరిష్కరించరా

సిఎం రేవంత్ రెడ్డి తీరుపై హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ఒక్క రైతు కూడా భూ సమస్య వల్ల ఆత్మహత్య చేసుకోకూడదు. రైతుల భూమి హక్కులు 100 శాతం కాపాడతాం

2లో



## దుబాయ్ ఎయిర్ షోలో ప్రమాదం

ప్రదర్శన సమయంలో కుప్పకూలిన తేజస్



2లో

## పూర్తికాలం సిఎంగా సిద్ధరామయ్యే

ఊహాగానాలకు తెరదించిన డికె

**బెంగళూరు,ప్రభాత సూర్య :** కర్ణాటక లో సిద్ధరామయ్య ను సీఎం పదవి నుంచి తొలగించి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు

# రాష్ట్రంలో భారీ భూకుంభకోణం



- నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమికి రెక్కలు
- భూములపై వాలిపోతున్న రేవంత్ ముఠా
- నన్ను అరెస్ట్ చేసే ధైర్యం రేవంత్‌కు లేదు
- మీడియ సమావేశంలో కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** రాష్ట్రంలో భారీ భూకుంభకోణం జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఏకంగా నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమిని కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముఠా కుట్ర చేస్తున్నదని ఆయన సంచలన ఆరోపణ చేశారు. అదేవిధంగా

2లో

## ప్రభుత్వ వైఫల్యాలు ఎత్తి చూపినందుకే కక్షసాధింపు

కెటిఆర్‌పై విచారణకు అనుమతి ఇందులో భాగమే

మండిపడ్డ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్

## పంచాయితీ రిజర్వేషన్లపై కసరత్తు

నేడు జివో విడుదల చేయనున్న పంచాయితీరాజ్ శాఖ

ఒకటి రెండు రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు




2లో

## గవర్నర్లకు గడువు ఉండాల్సిందే

అవసరమైతే రాజ్యాంగ సవరణ చేయాలి

సుప్రీం తీర్పుపై తమిళనాడు సిఎం స్టాలన్ వ్యాఖ్య



**చెన్నై,ప్రభాత సూర్య :** శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి,గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని సుప్రీం కోర్టు స్పష్టం చేయడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా స్పందించారు.



## కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు

- యూనివర్సల్ హెల్త్ స్కీమ్‌పై ఆరా
- మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి
- అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు
- మత్స్యకారులకు బాబు శుభాకాంక్షలు

**అమరావతి,ప్రభాత సూర్య :** సంజీవని ప్రాజెక్టును జనవరి నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ మేరకు వైద్యారోగ్య శాఖపై

2లో



2లో

### త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్
## యూనివర్సిటీ

ఏటీసీలుగా 65 ఐటీఐ కళాశాలల మార్పు

జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో డిప్యూటీ సీఎం

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** 65 ఐటీఐ కళాశాలలను ఏటీసీలుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కసరత్తువేళ

తెలంగాణలో భారీగా ఐపిఎఎస్‌ల బదిలీ

పలు జల్లాలకు కొత్త ఎస్పీల నియామకం

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధంచేస్తున్న వేళ ప్రభుత్వం భారీ ఎత్తున పోలీస్ అధికారులను బదిలీ చేసింది.



2లో



## హైదరాబాద్‌లో మరో జాతీయ సదస్సు

డిసెంబర్‌లో చారిత్రక నాణెలిల సదస్సు

## ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి కాలుష్యం

- మరింతగా క్షీణించినట్లు గుర్తింపు
- స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధింపు
- ప్రజలను హెచ్చరించిన అధికారులు

## హోంశాఖను వదులుకున్న నితీశ్

బిజెపి ఉపముఖ్యమంత్రి సామ్రాట్‌కు కేటాయింపు

పలువురు మంత్రులకు శాఖలు కేటాయిస్తూ ఉత్తర్వులు

# అబద్దాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

(మొదటి పేజీ తరువాయి)

సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.'మా కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై కేటీఆర్ ఆరోపణలు చేశారు. మొత్తం 9,292 ఎకరాల భూమి గురించి మాట్లాడారు. పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోంది. 2023లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడు జీవోలు ఇచ్చింది. ఆ జీవో ప్రకారం హైదరాబాద్‌లోని భూములను ట్రాన్స్‌ఫర్‌కు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ భూమి అమ్ముకున్నట్టు కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఫ్రీహోల్డ్, ల్యాండ్ లీజ్‌కు తేడా లేకుండా మాట్లాడారు. 2023లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన జీవో ప్రకారమే భూములు ఇస్తున్నాం. భూమి హక్కులు ఉన్న వారికి మేలు చేయాలని చూస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో చాలా భూములు బదిలీ చేశారు. పరిశ్రమలకు ఉపయోగపడాలని గ్రిడ్ పాలసీ తీసుకున్నారని అనుకున్నాం. పారిశ్రామిక వేత్తలను ఇబ్బంది పెట్టకూడదు. పెట్టుబడులు రావాలని రాయితీలతో కూడిన పాలసీలు తీసుకుంటాం. కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే భూములు ఇస్తున్నారు. పెట్టుబడులు రావాలి, ఉపాధి పెంచాలి అనేది మా లక్ష్యం. ఫ్రీహోల్డ్ ల్యాండ్ ఉన్నవారు పాలసీ ద్వారా అవకాశం ఉంటే దరఖాస్తు చేసుకుంటారని అన్నారు. భారత రాష్ట్ర సమితి నేతలు అభూత కల్పనలతో రాష్ట్ర ప్రజలకు సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత ఆ పార్టీ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. పెట్టుబడులు రాకూడదు, రాష్ట్ర అభివృద్ధి జరగకూడదు అనేది కేటీఆర్ ఆలోచన. ఆధారాలు ఉంటేనే మాట్లాడాలి. కేటీఆర్ కొంత మంది పేర్లు చెప్పారు.. వారు ప్రభుత్వంలో లేరు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా అబద్దాల ప్రచారం మానుకోవాలన్నారు. గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలు జరగడం లేదన్నారు. స్వలాభం అన్నదానికి వారు హయాంలో తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు.

## హోంశాఖను వదులుకున్న నితీశ్

**పట్నా, ప్రభాత సూర్య :** భాజపా సీనియర్ నేత, డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరికి హోంశాఖను కేటాయించారు. దాదాపు 20 ఏళ్ల పాటు తన వద్ద ఉన్న కీలకమైన హోంశాఖను సీఎం నీతీశ్ వదులు కున్నారు. అత్యంత కీలకమైన ఈ శాఖను బిజెపికి కేటాయించారు. బిహార్‌ను సుదీర్ఘకాలంగా పాలిస్తున్న జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన విషయం తెలిసిందే. ఆయనతో పాటు మరో 26 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. బిహార్‌లో సీఎం నీతీశ్ కుమార్ సారథ్యంలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వంలో మంత్రులకు శాఖల కేటాయింపు చేపట్టారు. మంత్రిత్వశాఖల కేటాయింపుల్లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. మంత్రులకు శాఖల కేటాయింపునకు సంబంధించి శుక్రవారం అధికారిక నోటిఫికేషన్ విడుదలైంది. మరో డిప్యూటీ సీఎం, భాజపా నేత విజయ్ కుమార్ సిన్హాకు రెవెన్యూ, భూసంస్కరణలు, భూగర్భగనుల శాఖను అప్పగించారు. సీఎం నీతీశ్ వద్ద సాధారణ పరిపాలన విభాగం, క్యాబినెట్ సెక్రటేరియట్, విజిలెన్స్ తదితర శాఖలు మాత్రమే ఉన్నాయి. మరోవైపు, జేడీయూతో పొత్తు పెట్టుకున్న ప్రతిసారీ భాజపా చేతిలో ఉన్న ఆర్థికశాఖను ఈసారి జేడీయూకి కేటాయించడం గమనార్హం. దీంతో ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖలను జేడీయూ సీనియర్ నేత బిజేంద్ర ప్రసాద్ యాదవ్‌కు అప్పగించారు. జేడీయూ సీనియర్ నేత శ్రావన్ కుమార్‌కు గ్రామీణాభివృద్ధి, రవాణాశాఖ కేటాయించగా.. అదే పార్టీకి చెందిన అశోక్ చౌదరికి గ్రామీణ పనుల విభాగం శాఖను కేటాయించారు. జేడీయూ నేత విజయ్ చౌధరికి భవన నిర్మాణం, జలవనరులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖలు అప్పగించగా.. మదన్ సాహ్నికి సాంఘిక సంక్షేమ మంత్రిత్వశాఖను కేటాయించారు.

## గవర్నర్లకు గడువు ఉండాల్సిందే

బిల్లులపై నిర్ణయం తీసుకునేలా గవర్నర్లకు గడువు విధించే విధంగా రాజ్యాంగంలో సవరణలు తెచ్చేవరకు తమ పోరాటం ఆపబోమని వెల్లడించారు.ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన అభిప్రాయం.. ఏప్రిల్ 8 నాటి తీర్పును (తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్) ప్రభావితం చేయలేదు. వాస్తవానికి ఎన్నికైన ప్రభుత్వం డ్రైవర్ సీటులో ఉండాలని, రాష్ట్రంలో రెండు పాలక వర్గాలు ఉండకూడదని సుప్రీం తీర్పు పునరుద్ఘాటించింది. బిల్లులను పక్కన పడేసేలా వీటో అధికారం చూపే అవకాశం గవర్నర్లకు ఉండదు. బిల్లులను నిలిపివేసే అధికారం వారికి లేదు. రాష్ట్ర హక్కులు, సమాఖ్యవాదం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళనాడు గవర్నర్ బిల్లులను నిరవధికంగా నిలిపివేయడాన్ని సవాల్‌చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం ఏప్రిల్ 8న నిర్ణయం వెలువరించింది.

## కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్సల్ హెల్త్ స్కీమ్‌పై చర్చించారు. తొలివిడతలో చేపట్టనున్న ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణంపై కూడా చర్చించారు. విద్యార్థులు, ప్రజలు, సామాజిక ప్రయోజనం కోసం వీటిని ప్రభుత్వం పీపీపీ ప్రాతిపదికన నిర్మిస్తోంది. దీంతో బోధనాసుపత్రులు వేగంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇదిలావుంటే ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులకు, ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ సముద్ర తీరం, డెల్టా ప్రాంతం, సరస్సులు, రిజర్వాయర్లు మనల్ని బ్లూ ఎకానమీలో దేశంలోనే ముందు నిలిపాయని గుర్తుచేశారు. రాష్ట్ర జీఎస్డీపీలోనూ మత్స్య రంగానిదే అగ్ర వాటా అని పేర్కొన్నారు దీనికి మరింత మద్దతిచ్చేలా మత్స్యకారులకు, ఆక్వారైతులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని వెల్లడించారు. వేట నిషేధ సమయంలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద ఒక్కొక్కరికి రూ.20 వేలు ఆర్థిక సాయంగా ఇచ్చినట్లు తెలిపారు. గంగపుత్రులు కోరుకున్నట్టుగా 217 జీవో రద్దు చేసి సొసైటీలకే హక్కు కల్పించినట్లు వివరించారు. ఆక్వా రంగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఆశాకిరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. మరోవైపు టిడ్కో, గృహనిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు స్పష్టం చేశారు. ప్రతి 3 నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఉగాది నాటికి 5 లక్షల మంది లబ్దిదారులకు ఇళ్ల తాళాలు అప్పగించాలన్నారు. లబ్దిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వ కక్షసాధింపుతో నిలిపివేసిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ బిల్లులు వచ్చేలా కేంద్రంతో సంప్రదించాలని సీఎం సూచించారు.

## రైతుల ఆత్మహత్యపై స్పందించరేం

అని ఎన్నికల ప్రచారంలో అదరగొట్టిన రేవంత్ రెడ్డికి మీ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల వద్ద, తహసిల్దార్ కార్యాలయాల వద్ద జరుగుతున్న రైతు ఆత్మహత్యాయత్నాలు కనిపించడం లేదా అని మాజీ మంత్రి హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అధికారం లోకి వస్తే 3 నెలల్లో భూమి సమస్యలు పరిష్కరిస్తాం అన్న హామీ ఏమైంది రేవంత్ రెడ్డి అని నిలదీశారు. భూముల రికార్డులు సరిచేస్తాం, రైతుల హక్కులు కాపాడతాం అని చెప్పి మీరు రెండేళ్లుగా కుంటి సాకులు చెబుతూ రిజిస్ట్రేషన్లు చేయకుండా రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. రైతు భూమి మీద ఆ రైతుకే హక్కు లేకుండా చేస్తున్న దుర్మార్గ ప్రభుత్వం మీది. ఇది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం. ఆపదకో, అవసరానికో ఉన్న భూములు అమ్ముకోలేక.. అధిక వడ్డీకి రుణాలు తీసుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.ప్రజా పాలన దరఖాస్తులు ఏమయ్యాయి? రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని అన్నారు. ధరణి పేరు మార్చి తెచ్చిన భూ భారతి ఏమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే మీ ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? నెలల తరబడి రెవెన్యూ ఆఫీసులు,కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా రైతులు, ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారమవడం లేదు. ఇప్పటికే మీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల 700 పైగా అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారు.

# రాష్ట్రంలో భారీ భూకుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయిందని విమర్శించారు.తెలంగాణ భవన్‌లో కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూములు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోందని అన్నారు. ఎంతో విలువైన భూములపై రేవంత్ కుటుంబసభ్యుల కన్ను పడిందని ఆరోపించారు. బాలానగర్ పరిసరాల్లో సుమారు 9300 ఎకరాల భూకుంభకోణం జరుగుతోందని చెప్పారు. బాలానగర్, కాటేదాన్, జీడిమెట్లలో రేవంత్ తన వాళ్లకు భూములిచ్చారని విమర్శించారు. మొత్తం నాలుగు లక్షల కోట్ల కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. జపాన్‌లో ఉన్నప్పుడు కూడా ఆ భూమికి సంబంధించిన ఫైల్‌పై రేవంత్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రతి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం హైదరాబాద్‌లో అతిపెద్ద భూకుంభకోణానికి తెరలేపిందని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ హయాంలో 2022లో భూముల రెగ్యులేషన్ కోసం చట్టం తీసుకొచ్చామని, భూములకు వంద శాతం ఫీజులు చెల్లించేలా నిబంధన చేర్చామని కేటీఆర్ తెలిపారు. భూములు వేరేవాళ్లకు అమ్ముకుంటే రెండు వందల శాతం చెల్లించాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు పట్టించుకోకుండానే భూ కేటాయింపులు చేసిందని విమర్శించారు. 30 శాతం చెల్లిస్తే రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులు ఇచ్చారని ఆరోపించారు. ఇకపోతే రేవంత్ రెడ్డి నన్ను అరెస్టు చేసే ధైర్యం చేయరు. ఈ ఫార్ములా రేస్ కేసులో ఏమీ లేదని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. ఏ తప్పు చేయలేదు.. లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కడియం శ్రీహరిని కాపాడేందుకు దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే ప్రభుత్వం పరువు పోతుందని ముందుగానే ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా జీహెచ్‌ఎంసీ ఎన్నికలు వస్తాయి. ఆ తర్వాత ఉప ఎన్నికలు వస్తాయి అని కేటీఆర్ పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో మరో జాతీయ సదస్సు

**హైదరాబాద్, ప్రభాత సూర్య** హైదరాబాద్ మరో జాతీయ సదస్సుకు వేదిక కాబోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా జాతీయ స్థాయిలో చారిత్రక నాణెళిల సదస్సు నిర్వహణకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర వారసత్వ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 11, 12 తేదీల్లో 107వ వార్షిక జాతీయ నాణెళిల సదస్సు, సెమినార్‌ను నిర్వహించనున్నారు. ఈ సదస్సు బ్రోచర్‌ను శుక్రవారం డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లాంఛనంగా ఆవిష్కరించారు. న్యూమిస్మాటిక్ సొసైటీ ఆఫ్ ఇండియా సహకారంతో తెలంగాణ వారసత్వ శాఖ సంయుక్తంగా ఈ ప్రతిష్టాత్మక సదస్సును నిర్వహిస్తోంది. రాష్ట్ర ఆవిర్భావం తరువాత నాణెళిల అధ్యయనంపై ఇంతటి ముఖ్యమైన జాతీయ స్థాయి కార్యక్రమం హైదరాబాద్‌లో జరగడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. నాణెళిల చరిత్ర ద్వారా తెలంగాణ రాష్ట్ర గొప్ప చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని దేశానికి చాటి చెప్పేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని పేర్కొన్నారు.

## పంచాయితీ రిజర్వేషన్లపై కసరత్తు

**హైదరాబాద్,, ప్రభాత సూర్య :** పంచాయితీ ఎన్నికలకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ల విధి విధానాలు పంచాయతీరాజ్ శాఖ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం జీవో ఇవ్వనుంది. రిజర్వేషన్లు 50శాతం మించకుండా కొత్త రిజర్వేషన్లను సిఫార్సు చేస్తూ డెడికేటెడ్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి గురువారం నివేదిక సమర్పించింది. డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులను సర్క్యులేషన్ విధానంలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. మంత్రుల వద్దకు ఫైలు పంపించి ఆమోదిస్తున్నట్లు సంతకాలు తీసుకున్నారు. ఈ క్రమంలో పంచాయతీలు, వార్డుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లపై విధివిధానాలు ఖరారు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేయనుంది. జీవోకు అనుగుణంగా ఎంపీడీవోలు వార్డులకు, ఆర్డీవోలు సర్పంచి పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ పద్ధతిలో మహిళలకు సీట్లు కేటాయించనున్నారు. శని, ఆదివారాల్లో జిల్లాల యంత్రాంగం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయనుంది. రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాత పంచాయతీ ఎన్నికలకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం లేఖ రాయనుంది. ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నామని, పిటిషన్‌పై విచారణ ముగించాలని ఈనెల 24న హైకోర్టుకు ప్రభుత్వం, ఎస్ఈసీ తెలపనున్నాయి.

## ప్రభుత్వ వైఫల్యాలు ఎత్తి చూపినందుకే కక్షసాధింపు

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్,పభాత సూర్య :** అనునిత్యం ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ సర్కారు కక్ష సాధిస్తున్నదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. ఫార్ములా- ఈ రేస్ కేసులో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి ఇవ్వడం కక్ష సాధింపు చర్య అని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రతీకార రాజకీయదాడిలో భాగంగా కేటీఆర్‌పై ఈ కార్ రేస్ కేసును తెరపైకి తెచ్చాడని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కేంద్రంలోని బీజేపీతో చీకట్లో చేతులు కలిపి బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నారని, ఫార్ములా ఈ కేసులో చట్టపరమైన స్థిరత్వం, వాస్తవ ఆధారాలు, సాక్ష్యాలు లేవు, ఫార్ములా ఈ రేస్‌పై గతంలో లైడిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధమని కేటీఆర్ చేసిన సవాల్‌కు రేవంత్ రెడ్డి తోకముడిచాడని ఆరోపించారు.రెండేండ్లుగా ఫార్ములా ఈ రేస్‌పై విచారణ పేరిట సాగదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని ఆయన అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను నిలువరించేందుకు మరోసారి ఈ-కార్ రేస్ కేసు పేరిట కుట్రలను తెరపైకి తెచ్చిందని హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచిన కేటీఆర్‌పై రేవంత్‌రెడ్డి అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుని రెండు జాతీయ పార్టీలు పని చేస్తున్నాయని ఆరోపించారు. కేటీఆర్‌ను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనే దమ్ములేకే కుట్రలకు తెగబడుతున్నాయని మాజీ మంత్రి మండిపడ్డారు.దేశంలో కాంగ్రెస్, బీజేపీలు కేంద్రంలో బద్ధ శత్రువులు కానీ, తెలంగాణలో మాత్రం వారిది అన్నదమ్ముల అనుబంధం అని అన్నారు. ప్రాంతీయ పార్టీలను, యువ నాయకత్వాన్ని రాజకీయంగా నిర్మూలించడం, ప్రాంతీయ పార్టీలను బలహీనపరచడమే జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ ఎజెండా అని ఆరోపించారు.

## దుయాయ్ ఎయిర్ షోలో ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :**దుబాయ్‌లో జరుగుతున్న ఎయిర్ షోలో ప్రమాదం చోటు చేసుకుంది. భారత్‌కు చెందిన తేజస్ యుద్ధ విమానం కూలిపోయింది. ఎయిర్ షోలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రదర్శన జరుగుతుండగా.. విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ వెంటనే పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా భయాందోళనకర వాతావరణం నెలకొంది. పైలట్ ప్రమాదం నుంచి బయటపడ్డాడా..? లేదా..? అన్నది స్పష్టంగా తెలియలేదు. కానీ, ప్రమాద తీవ్రతను చూస్తుంటే పైలట్ బతికే ఛాన్స్ లేదనే తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కూడా ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కాగా, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ యుద్ధ విమానాన్ని బెంగళూరులోని హిందూస్తాన్ ఎరోనాటికల్ లిమిటెడ్ తయారు చేసింది.

## ట్రేడ్ లైసెన్స్ ఫీజులో మోసం

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** అన్నపూర్ణ స్టూడియో, రామానాయుడు స్టూడియోలకు జిహెచ్ఎంసి నోటీసులు జారీ చేసింది. ఇరు సంస్థలు ట్రేడ్ లైసెన్స్ ఫీజ్ తక్కువగా చెల్లిస్తున్నాయని, వ్యాపార విస్తీర్ణం తక్కువ చూపిస్తూ భారీగా ట్యాక్స్ ఎగవేస్తున్నట్లు జిహెచ్ఎంసి అధికారులు గుర్తించి శుక్రవారం నోటీసులిచ్చారు. పూర్తి స్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలంటూ జిహెచ్ఎంసి అధికారులు నోటీసులిచ్చారు. తెలుగు రాష్టాల్లో్ర పరిచయం అవసరం లేని అన్నపూర్ణ, రామానాయుడు సంస్థలు ట్యాక్స్ ఎగవేస్తున్నాయంటూ వార్తలు రావడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఇంతవరకు ఆ రెండు సంస్థల నుండి ఎలాంటి స్పందన రాలేదు. అన్నపూర్ణ స్టూడియో లక్షా 92 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వ్యాపారం చేస్తూ కేవలం 8 వేల100 చదరపు అడుగులకు మాత్రమే ట్యాక్స్ పే చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అన్నపూర్ణ స్టూడియో రూ. 11 లక్షల 52 లక్షలు ఫీజు చెల్లించాల్సి ఉండగా, కేవలం రూ.49 వేలు మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రామానాయుడు స్టూడియో 68 వేల చదరపు అడుగుల్లో వ్యాపారం చేస్తూ? కేవలం 19 వందల చదరపు అడుగులకు ట్యాక్స్ పే చేస్తోందని.. రూ. 2 లక్షల 73 వేలు చెల్లించాల్సిన రామానాయుడు స్టూడియోస్ కేవలం 7 వేల 600 మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

## ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి కాలుష్యం

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :**ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలకు చేరుకుంది. పలు ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. గత నెల ఢిల్లీ - ఎన్‌సీఆర్ ప్రాంతాల్లోని 80 శాతం ఇళ్లలో విషపు గాలి కారణంగా కనీసం ఒక సభ్యుడు అనారోగ్యానికి గురైనట్లు సర్వేలు చెబుతున్నాయి. గాలి కాలుష్యం కారణంగా ప్రజల ఆయుర్ధాయంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కూడా పూర్తి స్థాయిలో ప్రజలకు రక్షణ లభించటం లేదు. మాస్కులు, ఎయిర్ ప్యూర్గి÷యైర్లు కొంత మేరకు మాత్రమే రక్షణ ఇస్తాయని, కాలుష్యాన్ని నియంత్రించడానికి పాలసీలో మార్పులు రావాలని వైద్యులు సూచిస్తున్నారు. కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధించింది. ఢిల్లీలో కాలుష్యం పెరుగుతుండటంతో స్పోర్ట్స్ యాక్టివిటీస్ ఆపేయాలని రెండు రోజుల క్రితం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం అయింది. సాధారణంగా ఢిల్లీలోని స్కూల్స్ చలికాలంలో స్పోర్ట్స్ మీట్స్ కండక్ట్ చేస్తూ ఉంటాయి. కాలుష్యం పెరగటంతో నవంబర్, డిసెంబర్ నెలలో నిర్వహించే క్రీడలను నిర్వహించొద్దని ఢిల్లీ ప్రభుత్వం స్కూళ్లను ఆదేశించింది. ఇకపోతే ఢిల్లీలో గాలి నాణ్యతలు క్షీణించాయి. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ప్రమాదకర స్థాయిలో గాలి నాణ్యతలు నమోదయ్యాయి. దీంతో ఆ గాలి ప్రాణాంతకంగా మారుతుందని పలువురు నిపుణులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో 80 శాతం నివాసితులు గాలి నాణ్యతలు క్షీణించడం వల్ల అనారోగ్యాలపాలవుతున్నారు. కనీసం కుటుంబంలో ఒక్కరైనా శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని పలు సర్వేలు వెల్లడించాయి.

## పూర్తికాలం సిఎంగా సిద్దరామయ్యే

(మొదటి పేజీ తరువాయి)

ఆ పదవిని కట్టబెట్టబోతున్నారనే ఊహాగానాలకు తెరపడినట్లే. కర్ణాటక కాంగ్రెస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు తాజాగా పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తో డిన్నర్‌లో పాల్గొనడం ఈ ఊహాగానాలకు తెరతీసింది. అయితే డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఈ డ్రామాకు తెరదించారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్యేనని చెప్పారు. పూర్తికాలం ఆయనే సీఎంగా కొనసాగుతారని చెప్పారు. తామంతా ఆయనతో కలిసి పని చేస్తామని అన్నారు. ఖర్గేతో ఎమ్మెల్యేల సమావేశం గురించి ప్రశ్నించగా.. వాళ్లు పీసీసీ అధ్యక్ష పదవి, నాలుగైదు డిప్యూటీ సీఎం పదవులను కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఇలాంటి మీటింగ్‌లు గత రెండున్నరేళ్లుగా కొనసాగుతున్నాయని డీకే చెప్పారు. ఇందులో కొత్తదనం ఏమీ లేదని అన్నారు. వాళ్లు ఇలాంటి మీటింగ్‌లు ఇంకా మరిన్ని పెట్టుకోనీయని వ్యాఖ్యానించారు.

# విలేకర్ల జీవితానికి భద్రత కావాలి..

**సిపిఎం నేత కే రాజయ్య.**






**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 21 :** ఈరోజు రామచంద్రపురం లోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన విలేకరి గిరి ప్రసాద్ సంస్మరణ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కే రాజయ్య నివాళులర్పించి, ఈ సందర్భంగా అక్కడ జరిగిన సభలో ఆయన మాట్లాడారు విలేఖరి గిరి ప్రసాద్కు జోహార్లు అర్పించారు వారికి వారి కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ మాట్లాడారు, ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి ఎప్పటికప్పుడు తేస్తున్న విలేకరుల వృత్తి చాలా కష్టాలతో కూడుకున్న వృత్తిని ఆయన అన్నారు.సమాజం కోసం నిరంతరం పాటుపడుతున్న వాళ్లు విలేకరులని ఆయన అన్నారు. ప్రజలకు ప్రభుత్వంకి వారధిగా పనిచేస్తున్న వాళ్ళు విలేకరులని అన్నారు, ఎన్నో సంవత్సరాల నుంచి ప్రజల సమస్యలను వెలికి తీస్తున్న వాళ్ళే విలేకరులని ఆయన అన్నారు. జీవితాంతం కష్టపడుతున్న విలేకరులకు ఎటువంటి భద్రత లేదని ఆయన అన్నారు.విలేకరుల జీవితానికి భద్రత కల్పించే చర్యలను పాలకు తీసుకోకపోవడం తీవ్ర అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా పాలకులు విలేకరుల కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం, ప్రమాద బీమా, వేతనాల బోర్డు తదితర సౌకర్యాలను వెంటనే కల్పించాలని ఆయన అన్నారు, అప్పుడే విలేకరుల జీవితానికి భద్రత దొరుకుతుందని ఆయన అన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**మాజీ.జడ్పిటిసి.కర్నాటి వెంకటేశం**



**గట్టుపల్. ప్రభాత సూర్య నవంబర్ 21:** గట్టుప్పల హైస్కూలు అటెండర్ ఎం.డి. జహీరుద్దీన్.గురువారం.సాయంత్రం విధులు ముగించుకుని తిరిగి చండూరు వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై క్షతగాత్రుడైనందున డి.ఆర్.డి.వో ఆసుపత్రి హైదరాబాద్ కు మెరుగైన చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ ఆయన ఈ ఉదయం తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న చండూరు మాజీ జడ్పీటిసి సభ్యులు శ్రీ కర్నాటి వెంకటేశం హైదరాబాద్ లో జహీరుద్దీన్ భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి వ్యక్తపరచి, అంత్యక్రియల ఖర్చు నిమిత్తం రు.10,000/- ఆర్థిక సహాయం ఆయన భార్యకు అందజేశారు. చండూరు లో అంత్యక్రియలు జరుపుతామని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి



**చౌటుప్పల్. నవంబర్ 21. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ...ఇటీవల సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సర్వీస్ లో ఉన్న ప్రతి టీచర్ టెట్ ప్రవేశ పరీక్ష క్వాలిఫై కావాలని చెప్పడం వలన ఎన్.సి.టి.ఈ ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. దానిని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం వారు కూడా టెట్ లో మార్పులు చేస్తూ ఇన్ సర్వీస్ టీచర్లు టెట్ క్వాలిఫై కావాలంటూ టెట్ పరీక్ష విధానంలో కొన్ని మార్పులు చేస్తూ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. 2010 సంవత్సరం ఆగస్టు 23న ప్రభుత్వం విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్ లో ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ అవసరం లేదని మినహాయింపు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. 2010 నుండి 2024 వరకు మినహాయింపునిచ్చి, ఇప్పుడు ఐదు సంవత్సరాల లోపు సర్వీస్ ఉన్న వారికి తప్ప ,ప్రస్తుతము అందరూ ఇన్ సర్వీస్ టీచర్లు టెట్ పాస్ కావాలనే నిబంధన పెట్టడం వలన ఇన్ సర్వీస్ టీచర్లలు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . టెట్ విధానములో కూడా 40% మార్కులు ఎస్సీ,ఎస్టీ వారికి , బీసీలకు 50%, ఓసీలకు 60 % శాతం మార్కులతో రెండు సంవత్సరాలలో టెట్ క్వాలిఫై అవుతేనే ఉద్యోగంలో కానీ, పదోన్నతి పొందిన ఉద్యోగంలో కానీ కొనసాగుతారని చెప్పడం జరిగిందని వాపోయారు. అంతేకాకుండా బోధిస్తున్న సబ్జెక్టు కాకుండా ఇతర సబ్జెక్టులోని పాఠ్యాంశాలతో ప్రశ్నాపత్రాలు తయారుచేసి క్వాలిఫై కావాలనడం చాలా విడ్డూరంగా ఉంది. ఇతర ఏ డిపార్ట్మెంట్లలో లేనివిధంగా ఉపాధ్యాయ ఉద్యోగంలో కొనసాగాలంటే టెట్ క్వాలిఫై కావాలనడం విడ్డూరంగా ఉందన్నారు. పార్లమెంటులో చట్ట సవరణ చేసైనా సరే టెట్ నుండి మినహాయింపు నివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, పి. ఎస్ హెడ్మాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మేడి యాదయ్య , టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. పరమేశం, సీనియర్ టీచర్పాల్గొన్నారు శెట్టి. శ్రీనివాస్ , వెంకటరెడ్డి సార్, బళ్ల.బాలరాజు , అక్బర్ పాషా , మమత,రమాదేవి, ఉమా లు పాల్గొన్నారు.



# సీసీ కెమెరాలు గ్రామానికి కంటికి రెప్పలా కాపాడతాయి

**హత్నూర ఎస్ఐ శ్రీధర్ రెడ్డి**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 21 :** హత్నూర మండలం కోడిపాక గ్రామ పెద్దలతో ఎస్సై శ్రీధర్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలతో ఆయన మాట్లాడుతూ గ్రామంలో దోపిడీలు, దొంగతనాలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామ పెద్దలతో తెలిపారు. గ్రామస్తులతో తన బాధ్యత పరంగా మంచి చెడు మాట్లాడి గ్రామానికి ఎలాంటి ఇబ్బందికరమైన సమస్యలు ఉండకూడదని గ్రామస్తులతో సీసీ కెమెరాల ప్రాధాన్యత గురించి గ్రామస్తులకు వివరించారు. గ్రామంలో ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపితే వారికి అన్ని విధాలా సహకరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా గ్రామస్తులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామం స్వచ్ఛందంగా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవడం లాంటి సమస్యలు ఉండవని గ్రామస్తులతో ఎస్ఐ తెలిపారు. ఈ విషయం కోసం గ్రామ పెద్దలందరూ ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాలకు ఎలాంటి అభ్యంతరాలు లేకుండా సహాయ సహకారాలు అందిస్తామని ఎస్సై కి గ్రామస్తులు తెలిపినట్లు తెలిసింది. కలిసి ఉంటే కలదు సుఖం అన్నట్లు గ్రామస్తులు ఒకరికి, ఒకరు సహకరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ రెడ్డికి తెలిపినట్లు తెలుస్తుంది.

# రానే పరిశ్రమ నిర్లక్ష్యం వలనే కార్మికుడు మృతి

**పరిశ్రమ యజమానిపై చర్యలు తీసుకోవాలి..**


**సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు కే రాజయ్య డిమాండ్.**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 21:** నిన్న రాత్రి బొల్లారం పారిశ్రామిక ప్రాంతంలో రానే పరిశ్రమలో ప్రమాదం జరిగి కార్మికుడు మృతి చెందిడం పట్ల కే రాజయ్య విచార వ్యక్తం చేశారు.ఈ ప్రమాదము పరిశ్రమ నిర్లక్ష్యం వల్లనే జరిగిందని, దానికి బాధ్యత యజమాని వహించాలని ఆయన డిమాండ్ చేశారు. పరిశ్రమ యజమానం పైన కఠిన చర్యలు తీసుకోవాలని కే రాజయ్య డిమాండ్ చేశారు.లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. గతంలో కూడా ఈ పరిశ్రమంలో ప్రమాదం జరిగి కార్మికులు మరణించిన ఘటనలు ఉన్నాయని అన్నారు. ఈ పరిశ్రమలో అనేక ప్రమాదలు జరుగుతున్నాయని అన్నారు.యజమాన్యం ప్రమాద%శీ% జరగకుండా ఎటువంటి భద్రత చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. పరిశ్రమ యజమాన నిర్లక్ష్యం వలన ప్రమాదం జరిగిందని ఆయన అన్నారు. అనుభవం లేని కార్మికుల చేత పనిచేయించుకోవడం వలన ఈ ప్రమాదం జరిగిందని ఆయన అన్నారు, పరిశ్రమ యజమానిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

# నర్సాపూర్ నియోజకవర్గానికి మంత్రి వివేక్ రాక

**ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 21 :** నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ గార్డెన్స్లో రేపు మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్న కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీతో పాటు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి విచ్చేస్తున్నారని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు భారీ ఎత్తున హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# నవంబర్ 23 సరూర్ నగర్ స్టేడియంలో జరిగే మాలల రణభేరి మహాసభను జయప్రదం చేయండి

**లకుమాల మధుబాబు మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు**

**నల్గొండ నవంబర్ 21 ప్రభాత సూర్య :** మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య ఆదేశాల మేరకు ఈరోజు నల్లగొండ జిల్లా కేంద్రంలోని మాలమహానాడు జిల్లా కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలోని మాలమహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు మాట్లాడుతూ సుప్రీంకోర్టు సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కల తో సరైన డేటా లేకుండా కులాలవారీగా చేసిన ఎస్సీ వర్గీకరణ ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలి రోస్టర్ పాయింట్లు కేటాయింపును పున సమీక్షించి జీవో 99 సవరించి మాలలతో పాటు గ్రూప్ 3 లో ఉన్న మరో 25 కులాలకు న్యాయం చేయాలి చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ప్రస్తుత జనాభా కనుగుణంగా ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని వెంటనే పెంచాలి . పెండింగులో ఉన్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి1000 కోట్లు నిధులను కేటాయించాలి. మన మన తెలంగాణలో ఉన్న 40 లక్షల మాలలు మరియు వారి హక్కుల కొరకు మాల బిడ్డల భావితరాల భవిష్యత్తు కోసం గత 30 సంవత్సరాలుగా తన ప్రాణాన్ని పణంగా పెట్టి పోరాడుతున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య నాయకత్వంలో రాష్ట్ర అధ్యక్షులు బూర్ల వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయడం కొరకు నల్లగొండ జిల్లాలోని మన మాలలందరూ ఇంటికోమనిషి ఊరికో బండి లెక్కన లక్షలాదిగా వచ్చి మాలల భవిష్యత్తు తరాల కొరకు ఈ సభను విజయవంతం చేయగలరని పిలుపునిచ్చినారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నల్గొండ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు జంగాల వీరేందర్ నల్లగొండ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రాయల మౌనిక గారు జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగమణి గారు జిల్లా కార్యదర్శి శ్రీలత నాగార్జునసాగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు వెంకన్న గుర్రంపోడు మండల అధ్యక్షులు సల్వాది ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి జంగయ్య యూత్ అధ్యక్షులు రజనీకాంత్ శ్రీనివాస్ వెంకటేష్ తిరుమలేశు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ ముందు బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమం




**నల్గొండ నవంబర్ 21 ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణ అన్న పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో కలెక్టరేట్ ముందు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఎన్నికలకు పోవాలని చట్టబద్రత కల్పియాలని నినాదంతో ఈరోజు పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టడం జరిగింది. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ జేఏసీ చైర్మన్ ప్రసన్న మాట్లాడారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరం గడిచిన 42 శాతం స్థానిక సంస్థలు రిజర్వేషన్ల గురించి మాట్లాడకపోవడం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణ మరియు ఇతర సంఘాలు మేధావులు ప్రతిపక్ష నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన సందర్భంలో అసెంబ్లీలో ఏక తీర్మానం చేసి గవర్నర్కు రాష్ట్రపతికి ప్రధానమంత్రి కి పంపించడం జరిగింది. కొంతమంది బీసీ సంఘాలను తీసుకొని పెద్ద ఎత్తున హడావుడి చేసి ప్రధానమంత్రిని హైదరాబాదుకు రప్పిస్తానన్నటువంటి గౌరవ ముఖ్యమంత్రి 56 సార్లు ఢిల్లీకి పోయి ఒక్కసారి కూడా ప్రధానితో చర్చించకపోవడం కేంద్రం రాష్ట్రాలకు243D 6 ఆర్టికల్ ప్రకారం స్వయప్రతిపత్తి 42 శాతం స్థానిక సంస్థలు రిజర్వేషన్లు ఇవ్వడానికి పూర్తి అధికారం ఉన్నది. కానీ విద్య.ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లుఇవ్వాలంటే కేంద్రం.పార్లమెంట్లో బిల్లు పెట్టి 9%స్త్ర% షెడ్యూల్లో చేరిస్తే తప్ప దానికి చట్టబద్రత రాదు. 3500 కోట్ల రూపాయలు సాకు చూసి అభివృద్ధి కుంటుబోతుందని చెప్పి స్థానిక సంస్థ రిజర్వేషన్ల కోసం తర్వాత జెడ్పిటిసి ఎంపిటిసి లకు ఎన్నికలకు నిర్వహిస్తామని చెప్పడం ఇది చాలా దారుణం ఇప్పటికైనా స్థానిక సంస్థల రిజర్వేషన్లు చట్టబద్రత కల్పించేంతవరకు ఎన్నికలకు పోకూడదని నల్గొండ బీసీ సంక్షేమ సంఘం పక్షాన డిమాండ్ చేస్తా ఉన్న ధర్నా అనంతరం ఏవో విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయిత గో నీ జనార్దన్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు బక్కతట్ల వెంకన్న యాదవ్ కట్టబోలు బీపేందర్ మచ్చ నాగరాజు యాదవ్ తిరుపతయ్య గౌడ్ పుట్ట వెంకన్న గౌడ్ కర్నాటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# ఫుట్ పాత్ దుకాణదారుల పై కేసులు నమోదు చేసిన పోలీసులు..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 21 :** మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని జాతీయ రహదారి(రోడ్డుకు ) ఇరువైపులా (ఫుట్ పాత్)పై తోపుడుబండ్లపై పండ్ల దుకాణాలు ఏర్పాటు చేసిన వ్యక్తులపై శుక్రవారం నర్సాపూర్ పోలీసులు కేసులు నమోదు చేశారు. గతంలో కూడా అనేకమార్లు ఫుట్ పాత్ దుకాణదారుల కు హెచ్చరికలు జారీ చేసిన ఫలితం లేకుండా పోయిందని పలువురు ఆరోపిస్తున్నారు. నర్సాపూర్ పట్టణంలో జాతీయ రహదారి ఏర్పడిన నాటినుండి రోడ్డుకు ఇరువైపులా పండ్ల దుకాలను ఏర్పాటు చేసి వచ్చిపోయే వాహనదారులకు, పాదా చారులకు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు. అయినా కూడా దుకాణ సముదాయాలను తీసివేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహతీస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.గతంలో కూడా అనేకమంది పోలీసులకు ఫిర్యాదు చేసిన, పోలీసులు కూడా అనేకమార్లు వారికి నచ్చచెప్పి దుకాణ సముదాయాన్ని తీసివేయలని చెప్పినా ఫలితం లేకుండా పోయింది. దీంతో నర్సాపూర్ ఎస్సై రంజిత్ రెడ్డి తన సిబ్బంది తో పాటు వెళ్ళి జాతీయ రహదారిని అనుకొని ఉన్న ఫుట్ పాత్ పై గల దుకాణదారులపై కేసులు నమోదు చేసి నర్సాపూర్ జడ్జి ముందు హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు.






# చేనేత కార్మిక సంఘం పోరాట ఫలితమే - రుణమాఫి

## సమస్యల సాధనకై కదిలి వచ్చిన కార్మికులకు, స్పందించిన ప్రభుత్వానికి - కృతజ్ఞతలు కర్నాటి వెంకటేశం

### తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు

**గట్టుప్పల్. ప్రభాత సూర్య నవంబర్ 21:** గట్టుపల్.చేనేత కార్మికుల.సమస్యలు.పరిష్కరించి,చేనేత రుణమాఫి, నేతన్న భరోసా వెంటనే అమలు చెయ్యాలని, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుతో సమస్యల సాధనకై కదలి వచ్చిన చేనేత కార్మికులకు,నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండల కమిటీ తరపున పేరు పేరునా కృతజ్ఞతలు తెలియ చేస్తుందని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీ కర్నాటి వెంకటేశం, మండల కమిటీ అధ్యక్షులు శ్రీ గంజి కృష్ణయ్య,మండల.ఉపాధ్యక్షులు శ్రీ ఏలే శివ శంకర్, కె వెంకటేషం శంకరయ్య, మండల కమిటీ సభ్యులు శ్రీ చెన్న సురేష్,శ్రీ గడ్డం నర్సింహా,శ్రీ కర్నాటి వీరేశం, శ్రీ జూలూరు కృష్ణయ్య, శ్రీ జెల్ల అంజయ్య లు ప్రకటనలో తెలిపారు. శ్రీ కర్నాటి వెంకటేశం గట్టుప్పల్.లోప్రతినిధులతో.మాట్లాడుతూ.ప్రభుత్వం చేనేత కార్మికులకు చేనేత రుణమాఫి, నేతన్న భరోసా ప్రకటించి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న అమలు చేయడంలో కాలయాపాన చేస్తుండటంతో, రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి.సీతారాములు,రాష్ట్ర.అధ్యక్షులు. వనం.శాంతికూమార్.ప్రధాన కార్యదర్శి కార్యదర్శి గంజి మురళి కార్యదర్శి ముషం నరహరి కార్మికులతో కలసి చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ని మరియు కమిషనర్ శైలజ రామయ్య అనేక సార్లు సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగిందని తెలిపారు. ఫలితం కనిపించక పోవడం, అమలులో జాప్యం చేస్తుండటంతో, బి బి బి.చేనేత సమస్యలు పరిష్కరించి చేనేత రుణమాపి, నేతన్న భరోసా వెంటనే అమలు చెయ్యాలని, జాప్యం లేకుండా నేతన్న బీమా,ఆర్డి 2 అకౌట్లలో ప్రభుత్వం డబ్బులు జమచేయ్యాలని కోరుతూ, బి కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాకు పిలుపు ఇవ్వడం.జరిగిదని,పిలుపునందుకొని సమస్యల సాధనకై కార్మికులు.కదలిరావడతో.స్పందించిన ప్రభుత్వం, .చేనేత సమస్యలతో. పాటు.రుణమాఫి, నేతన్న భరోసా అమలుకు వెంటనే.చర్యలు. చేపట్టిందని.ఇది చేనేత కార్మిక సంఘం పోరాట ఫలితమేనని పేర్కొన్నారు.ఇప్పటికైన ప్రభుత్వం చేనేత సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రివేంజ్ రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు

## రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**హైదరాబాద్ నవంబర్ 21:** కాంగ్రెస్ పార్టీకి రివేంజ్ రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఫార్ములా- ఈ రేసు కేసులో కెటిఆర్ నిబంధనలు ఉల్లంఘించారని ఆయన అన్నారు. ఇందులో ఎవరికీ ఎటువంటి అనుమానం అవసరం లేదన్నారు. చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందని ఆయన తెలిపారు. కెటిఆర్‌పై రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని, కూట్రపూరితంగానే ఫార్ములా-ఈరేసు కేసులో ఇరికిస్తున్నారని బిఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను మంత్రి కోమటిరెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమను నమ్మి అధికారం ఇచ్చారని, ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## కలెక్టర్ కార్యాలయంలో ఏఓ కు టిడబ్ల్యూజెఎఫ్ వినతి



**నల్గొండ నవంబర్ 21 ప్రభాత సూర్య:** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కార్యాలయంలోని పరిపాలన అధికారి మోతిలాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి అయూబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడు సంవత్సరాలుగా అక్రిడేషన్ కార్డులు ఇవ్వకపోగా దానిని రెన్యువల్ చేసుకుంటూ పోతున్నారని చెప్పారు. ఈ మూడేళ్ల కాలంలో అనేక మంది జర్నలిస్టులు చేర్పులు మార్పులు జరిగాయని దాని వలన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ రాక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే కొత్త అక్రిడేషన్ కార్డు జారీ చేసే విధంగా విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాల వారీగా అక్రిడేషన్ కమిటీలను నియమించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. మండలాల వారిగా పని చేసే జర్నలిస్టులకు మండల కేంద్రాలలో ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డులు ప్రైవేట్, కార్పొరేటర్ ఆసుపత్రిలో చెల్లుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఆ కార్డుల వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని జర్నలిస్టు లకు హెల్త్ కార్డులు అన్ని ప్రభుత్వ కార్పోరేట్ ఆసుపత్రులలో చెలుబాట అయ్యే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50% ఫీజు రైతు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా జర్నలిస్టులకు విధులు ముగించుకుని రాత్రి వేళలో ఇంటికి వెళ్లే సమయంలో రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేసి సమస్యలు త్వరత గతంగా పూర్తి అయ్యేలా చూడాలని కోరగా ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపిస్తానని ఏవో మోతిలాల్ తెలిపారు ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర నాయకులు సాదత్ అలీ, వరుణ, జిల్లా నాయకులు పుష్ప లత, ఖాజా నాజీముద్దీన్, నరేందర్ రెడ్డి, నాగయ్య, రామకృష్ణ, సైదులు, హరికృష్ణ, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

## బ్లాక్ స్పాట్ ను సందర్శించి పరిశీలించిన జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ ఐ.పి.యస్

**నల్గొండ ప్రభాత సూర్య :** ప్రమాదాల నివారణ,రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ అన్ని శాఖల సమన్వయంతో ఎప్పటికప్పుడు ప్రమాదాల నివారణ చర్యలకై పనిచేస్తుందని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లాలో నార్కట్పల్లి అద్దంకి నామ్ రోడ్డు రాష్ట్ర రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలు ఆర్ అండ్ బి శాఖ, ఎక్సైజ్,ఆర్టీవో,హైవే ఇంజనీర్ అధికారులు వీరితో పాటు గ్రామ రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యుల సమన్వయంతో కలిసి మిర్యాలగూడ టూ టౌన్ పరిధిలోని నందిపాడు ఎక్స్ రోడ్డు, వన్ టౌన్ పరిధిలోని ఈదులగూడ ఎక్స్ రోడ్డు, మిర్యాలగూడ రూరల్ పరిధిలోని గూడూరు ఎక్స్ రోడ్డు, దామచర్ల వద్ద బ్లాక్ స్పాట్ ను జిల్లా ఎస్పీ గారు సందర్శించి ప్రమాదాలు జరగడానికి గల కారణాలు, ప్రమాదాల నివారణ చర్యలు, తదితర అంశాలపై అధికారులతో చర్చించి దిశా నిర్దేశం చేశారు. నందిపాడు,ఈదులగూడ ఎక్స్ రోడ్డుల వద్ద స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్, రంబుల్ స్టిక్స్ వేగ నియంత్రణ సూచికలు రాంగ్ రూట్ లో వాహనాలు రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. గూడూరు ఎక్స్ రోడ్డు వద్ద అదిక ప్రమాదాలు జరుగుతున్నందున ప్రస్తుతం ఉన్న మీడియన్ ఓపెనింగ్ మూసివేసి మిర్యాలగూడ,వాడపల్లి వెళ్లే రోడ్డు మార్గాన్ని ఓపెన్ చేయాలనీ అలాగే పాదాచారులకు అటు ఇటు వెళ్లే క్రమంలో ప్రమాదాలు జరుగకుండా మెటల్ బీమ్ క్రాస్ బ్యారియర్ ని అమర్చాలని తెలిపారు. దామరచర్ల వద్ద సిమెంట్ ఫ్యాక్టరీలు అధికంగా ఉండడం వల్ల ప్రజలు,కార్మికులు వాహనదారులు రోడ్డు దాటే క్రమంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున మధ్యలో మెటల్ బీమ్ క్రాస్ బ్యారియర్ ఏర్పాటు చేయాలని, లైటింగ్,రాంగ్ రూట్ లో వాహనాలు రాకుండా రంబుల్ స్టిక్స్ వేగ నియంత్రణ సూచికలు అధికారులకు సూచనలు ఇచ్చారు.అలాగే అన్ని జంక్షన్ ల వద్ద హై మాక్స్ లైట్స్,సెంట్రల్ లైటింగ్,బ్లింకర్స్,జీబ్రా క్రాసింగ్ లైన్స్ , రంబుల్ స్టిక్స్,మొదలగు వేగ నియంత్రణ సూచికలు వెంటనే పెట్టే విధంగా అధికారులకు ఆదేశించారు.



ఆయా గ్రామాల సంబందించి రోడ్డు సేఫ్టీ కమిటీ వారితో మాట్లాడి ప్రమాదాల కారణాలు తెలుసుకోనైనది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్ లు గతంలో 58 ఉండగా ప్రస్తుతం 41 కి తగ్గించడం జరిగిందని, రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాత్రి సమయంలో రహదారిపై వాహనాలు నిలిపి ఉండడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ రోడ్డుపై ఎలాంటి వాహనాలు నిలవకుండా చర్యలు తీసుకుంటున్నమని అన్నారు. రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా హైవే వెంట ఉన్న గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పించి రోడ్డు భద్రత పట్ల చైతన్య పరుస్తున్నామని అన్నారు. ప్రమాదాల బఈ కార్యక్రమంలో ఎస్పీ గారి వెంట మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర రాజు,సి.ఐలు పి.యన్.డి ప్రసాద్,నాగభూషణ్, యస్.ఐలు రాంబాబు,శ్రీనివాస్,లక్ష్మయ్య,శ్రీకాంత్ రెడ్డి, డి.టి.ఆర్ పి రిటైర్ సీఐ అంజయ్య, తదితర రోడ్డు సేఫ్టీ ఇంజనీర్లు ఉన్నారు.



## భూ భారతి.. భూ హారతిగా మారిందా..?..నిలదీసిన హరీష్ రావు

హైదరాబాద్ నవంబర్ 21: ఒక్క రైతు కూడా భూ సమస్య వల్ల ఆత్మహత్య చేసుకోకూడదు... రైతుల భూమి హక్కులు 100 శాతం కాపాడతాం అని ఎన్నికల ప్రచారంలో అదరగొట్టిన సిఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయాల వద్ద, తహసిల్దార్ కార్యాలయాల వద్ద జరుగుతున్న రైతు ఆత్మహత్యాయత్నాలు కనిపించడం లేదా..? అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే 3 నెలల్లో భూమి సమస్యలు పరిష్కరిస్తామని అన్న హామీ ఏమైందని నిలదీశారు. ఈ మేరకు శుక్రవారం భూమి రిజిస్ట్రేషన్, ఇతర భూ సమస్యలతో ఆత్మహత్యయత్నాలకు పాల్పడుతున్న ఘటనలపై హరీష్‌రావు ప్రకటన విడుదల చేశారు. 'ధరణి'పై అడ్డగోలుగా మాట్లాడి గొప్పగా తెచ్చిన 'భూ భారతి' భూముల సమస్యలు పరిష్కరించడంలో ఎందుకు విఫలమైంది..? అని ప్రశ్నించారు. అవినీతి, అక్రమాలు, అడ్డగోలు వసూళ్లతో భూ భారతి 'భూ మేత' అయ్యిందా... భూ భారతి.. భూ హారతిగా మారిందా..? అని నిలదీశారు.

## గొడవ ఆపడానికి వెళితే.. చితకబాదారు



**వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. పక్కింట్లో గొడవ అవుతుంది ఆపుతామని మధ్యవర్తిగా వెళ్లిన వ్యక్తిపై విచక్షణారహితంగా దాడి జరిగింది. ఇంటి పక్క వాళ్లతో గొడవ పడుతుండగా రాత్రిలో ఎందుకు ఉదయం మాట్లాడండి అన్నందుకు బైక్ పైన తీసుకెళ్లి ఓ వ్యక్తిని కుళ్ళబొడిచేసారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ లో నివాసం ఉండే మహమ్మద్ ఇంటి పక్కనే ఉన్న రామస్వామి తో గేరిగెంటిపల్లి తండా వాసులు గురువారం రాత్రి గొడవకు దిగారు. గొడవ పడుతుండగా రామస్వామి భార్య మహమ్మద్ తో ఉదయం మాట్లాడుతాం సముదాయించి పంపమని కోరింది. మహమ్మద్ ఈ రాత్రిలో ఎందుకు గొడవ పడుతున్నారు.. ఉదయం రండి అని సముదాయించే ప్రయత్నం చేసాడు. ఎందుకు గొడవ పడుతున్నామో నీకు సముదాయిస్తాం రా అంటూ మహమ్మద్ ను బైక్ పైన ఎక్కించుకొని అనంతగిరి పల్లి శివారులో కి తీసుకెళ్లారు అప్పటికే ఆ తండా వాసులకు సమాచారం ఇవ్వగా ఐదుగురు యువకులు ఓ కారులో వచ్చి ఎలాంటి విషయం తెలుసుకొని కుండానే మహమ్మద్ పై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. కర్రలు.. రాళ్ళు, కత్తితో శరీరం పై ఎక్కడ బడితే అక్కడ కుళ్లబొడిచారు . దెబ్బలకు తాళలేక స్పృహ తప్పి పడిపోయిన మహమ్మద్ చనిపోయాడనుకొని అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. స్పృహలోకి వచ్చి ఇంటికి చేరుకొని కుటుంబీకుల సహాయంతో 100కు ఫోన్ చేసి ఆసుపత్రిలో చేరారు . తీవ్ర గాయాలతో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు మహమ్మద్. తనపై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మానవాళికి మనుగడ

**తెలంగాణ అటవీ శాఖ ప్రధాన సంరక్షణ అధికారి డా. సి. సువర్ణ**

సిద్దిపేట నవంబర్ 21: సిద్దిపేట జిల్లా ములుగు మండలం కేంద్రంలోని అటవి కళాశాల మరియు పరిశోధన సంస్థ (ఎఫ్.సీ.ఆర్.ఐ)లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సౌజన్యంతో "పర్యావరణం మరియు వ్యర్థాల నిర్వహణ – సమస్యలు, ప్రభావాలు, సవాళ్లు మరియు అవకాశాలు" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల పరిశోధకులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పర్యావరణ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ సదస్సుకు కళాశాల డీన్ వి. కృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా తెలంగాణ అటవీ శాఖ ప్రధాన సంరక్షణ అధికారి డా.సి.సువర్ణ, ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డా.డి.రాజిరెడ్డి, తెలంగాణ అటవీ సంరక్షణ అధికారి డా.ప్రియాంక వర్గీస్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డా.సి.సువర్ణ మాట్లాడుతూ "పట్టణీకరణ, నగరీకరణ వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతుంది, వ్యర్థాలు పేరుకు పోతున్నాయి. ఇలాగే కొనసాగితే భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది.పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మానవాళి మనుగడ, భవిష్యత్తు ఉంటుంది. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని" అన్నారు.ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డా.డి.రాజిరెడ్డి మాట్లాడుతూ "తెలంగాణ ప్రభుత్వం విజన్ డాక్యుమెంట్-2047 సిద్ధం చేస్తున తరుణంలో ఇలాంటి సదస్సు నిర్వహించడం పర్యావరణానికి గొప్ప మేలు చేస్తుంది. వ్యర్థాల నుండి సంపదను సృష్టించే పద్ధతులు కనిపెట్టి, కొత్త తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత యువత, పరిశోధకులు, విద్యార్థులు తీసుకోవాలని" అన్నారు.

# జనవిజ్ఞాన వేదిక చెకుముకి

# సైన్స్ సంబరాలు2025





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 21:** నర్సాపూర్ స్థానిక ఎల్లంకి జూనియర్ కళాశాలలో జనవిజ్ఞాన వేదిక తెలంగాణ, నర్సాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ ప్రతిభా పోటీ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు నర్సాపూర్ మండల పరిధిలో గల ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో నవంబర్ 7వ తేదీన నిర్వహించిన పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ఆయా పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 8,9,10 తరగతి విద్యార్థులు 75 మంది విద్యార్థులు (25 టీమ్స్) హాజరైనారు. పాఠశాల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్షలో మొదటి స్థానం పొందిన 75 మంది విద్యార్థులు మండల స్థాయి పోటీలకు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మండల విద్యాధికారి తారాసింగ్, ప్రముఖ వైద్యులు నరసింహా రెడ్డి, విశ్రాంత గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ షఫీయుద్దీన్ విచ్చేశారు. మండల విద్యాధికారి తారాసింగ్ చేతుల మీదుగా ప్రశ్నపత్రం విడుదల చేయడం జరిగింది. ముఖ్య అతిథి డాక్టర్ నర్సింహారెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, ప్రతీ విద్యార్థి శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని, తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని నిత్య జీవితంలో మంచి కోసం వినియోగించాలని, చదువులో టాప్పర్స్ గా నిలవడం కంటే బెస్ట్ స్టూడెంట్స్ గా అవడానికి కృషి చేయాలని తెలిపారు. జంతువులు పాఠశాల కు వెళ్ళాక పోయిన వాటి జీవనానికి అవసరమయ్యే నైపుణ్యాలను పెంపొందించుకుంటాయని అలాంటిది విద్యార్థులు సుమారు 15 సంవత్సరాలు విద్యను అభ్యసించి, ఉపాధ్యాయులు చెప్పిన మంచి విషయాలని గుర్తు పెట్టుకొని, మంచి నైపుణ్యం కలిగిన వ్యక్తులుగా తయారు కావాలని సూచించారు. మండల విద్యాధికారి తారా సింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక తెలంగాణ వారు మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతిభను చాటుకోవడానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ లాంటి పరీక్షలు నిర్వహించడం, వాటి ద్వారా హద్దులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం చాలా అభినందనీయం అని కొనియాడారు. టెక్నాలజీలో ప్రపంచం ముందుకు పోతున్నప్పటికీ, వాటితో సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు షఫీయుద్దీన్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో గల విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, సమాజంలో గల మూఢనమ్మకాలను పారద్రోలడనికి, సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందించడానికి, జన విజ్ఞాన వేదిక తెలంగాణ చేస్తున్నటువంటి కార్యక్రమాలు హర్షనీయమైన వని కొనియాడారు. చెకుముకి సైన్స్ ప్రతిభ పోటీలు విద్యార్థుల్లోని శాస్త్రీయ దృక్పథాన్ని, పోటీ తత్వాన్ని పొందించడానికి ఉపకరిస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి చిన్నప్పటినుండితార్కిక ఆలోచనను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, మనకి తెలిసిన పదిమందికి తెలియజేయాలని సూచించారు.

నేటి మండల స్థాయి జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ ప్రతిభా పాటవ పోటీలలో విజేతలుగా ప్రభుత్వ పాఠశాలల తెలుగు మీడియం క్యాటగిరీలో ప్రథమ స్థానంలో నిలిచిన పాఠశాల జెడ్ పి హెచ్ ఎస్ చిన్న చింతకుంట, ద్వితీయ స్థానము జడ్పీ ఉన్నత పాఠశాల కాగజమద్దూర్, తృతీయ స్థానము జెడ్ పి హెచ్ ఎస్ బ్రాహ్మణపల్లి, ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం క్యాటగిరీలో ప్రథమ స్థానము నిలిచిన పాఠశాల పీఎం తెలంగాణ మోడల్ స్కూల్, ద్వితీయ స్థానంలో , జెడ్ పి హెచ్ ఎస్ నాగులపల్లి, తృతీయ స్థానంలో జెడ్ పి హెచ్ ఎస్ నర్సాపూర్ ప్రైవేటు పాఠశాలల ఇంగ్లీష్ మీడియం క్యాటగిరి లో ప్రథమ స్థానంలో విష్ణు హై స్కూల్, నర్సాపూర్, ద్వితీయ స్థానంలో ఎస్టి డాన్ బాస్కో హై స్కూల్, తృతీయ స్థానంలో గీతా హై స్కూల్, నర్సాపూర్ పాఠశాలలు నిలిచాయి. వీరికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, మెడల్, మరియు షీల్డ్ లు అందజేయడం జరిగింది.మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన జెడ్ పి హెచ్ ఎస్ చిన్న చింతకుంట, పీఎం తెలంగాణ మోడల్ స్కూల్, , విష్ణు హై స్కూల్ పాఠశాలలు ఈనెల 28వ తేదీన జరిగే జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ ప్రతిభ పోటీలలో నర్సాపూర్ మండలం నుండి ప్రాతినిధ్యం వహించుటకు అర్హత సాధించాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి తార సింగ్ , ప్రముఖ వైద్యులు డాక్టర్ నర్సింహా రెడ్డి, స్థానిక ఎల్లంకి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ , రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు ఎండి షఫీయుద్దీన్ , జనవిజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షుడు కిరణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి ఎస్ రమేష్ రాజు , జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలు పెంటయ్య , వెంకటరమణ,మరియు మండలంలో గల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతును రాజుగా చూడాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**రూ.14 కోట్లతో బుద్దారంలో రామప్ప చెరువు నుండి వంగపల్లివాని చెరువుకు పూర్తయిన ఫీడర్ ఛానల్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే..**

**దశాబ్దాలుగా రైతులు ఎదురుచూస్తున్న నీటి సమస్య ఫీడర్ ఛానల్ తో పరిష్కారం..**

**గణపురం మండలంలోని వివిధ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం మండలం, 21 నవంబర్:** రైతును రాజుగా చూడాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు శుక్రవారం ఎమ్మెల్యే గణపురం మండలంలోని వివిధ గ్రామాలల్లో పర్యటించారు. బుద్దారం గ్రామంలో రూ.14 కోట్లతో రామప్ప చెరువు నుండి వంగపల్లివాని చెరువుకు పూర్తయిన ఫీడర్ ఛానల్ పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నీటిని గేట్ వాల్వ్ తిప్పి దిగువకు వదిలారు. భూపాలపల్లి ప్రాంత రైతాంగానికి నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా, వ్యవసాయ అవసరాల నిమిత్తం సకాలంలో నీరు అందేలా ఈ ఫీడర్ ఛానల్ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతు సంక్షేమం మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ఎమ్మెల్యే అన్నారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నీటి సమస్య పరిష్కారానికి ఇది పెద్ద మైలురాయి అవుతుందని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే.. మండలంలోని మైలారం, గాంధీనగర్, గణపురం, నగరంపల్లి, అప్పయ్యపల్లి, పరశురాంపల్లి, బసవరాజుపల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా జరపాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, రైతులు ఉన్నారు.



# నా కల చెదిరిపోయింది

ప్రేమలు, డ్యూడ్ విజయాలతో తెలుగులోనూ ఫాలోయింగ్‌ని సొంతం చేసుకున్నది మలయాళ మందారం మమితా బైజు. ప్రస్తుతం టాలీవుడ్ నిర్మాతలు ఈ అమ్మడి డేట్ల కోసం క్యూ కడుతున్నారట. అయితే.. నటనకు ఆస్కారమున్న పాత్రలకు మాత్రమే ఈ అందాలభామ ఓకే చెబుతున్నదట. ఇదిలావుంటే.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది మమితా. 'మా నాన్నకు ఓ క్లీనిక్ ఉండేది. నేను ఆ క్లీనిక్‌కి వెళ్లినప్పుడల్లా.. అంతా నన్ను బేబీ డాక్టర్ అని పిలిచేవారు. వ్యాధి నయమైన వాళ్లు నాన్నకు కృతజ్ఞతలు చెప్పడం చూసి గర్వించేదాన్ని. నాన్నలా నేనూ డాక్టర్ కావాలనుకునేదాన్ని. కానీ అనుకోకుండా సినిమాల్లోకొచ్చాను. నా కల చెదిరిపోయింది. 9వ తరగతి చదువుతున్న సమయంలో 'సర్వోపకారి బాలక్కాన్' సినిమాలో నటించే ఛాన్స్ వచ్చింది. ఆ చిత్రనిర్మాత నాన్న ఫ్రెండ్ కావడంతో, నటించమని ఫోర్స్ చేశారు. దాంతో నటించక తప్పలేదు. ఆ తర్వాత ఆడిషన్స్‌కి వెళ్లడం, స్టేజ్ ప్లేలు.. ఇలా నిదానంగా నటన అలవాటైపోయింది. ఇప్పుడు మేకప్ లేకుండా ఉండలేని పరిస్థితి.' అంటూ గతాన్ని నెమరు వేసుకున్నారు మమిత బైజు.



# 52 ఏళ్ల వయసులోనూ చెక్కుచెదరని ఐశ్వర్య అందం.. అసలు రహస్యం ఇదే!

సౌందర్యరాశి ఐశ్వర్య రాయ్ బచ్చన్... ఈ పేరు వినగానే అందం, హుందాతనం గుర్తుకొస్తాయి. 1994లో ప్రపంచ సుందరి కిరీటం గెలుచుకున్న నాటి నుంచి నేటి వరకు, ఆమె గ్రేస్ ఏమాత్రం తగ్గలేదు. ఈరోజు (నవంబర్ 1) తన 52వ పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా, దశాబ్దాలుగా చెక్కుచెదరని ఆమె సౌందర్య రహస్యాలపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. ఒక నటిగా, తల్లిగా, గ్లోబల్ ఐకాన్‌గా బహుళ పాత్రలు పోషించే ఐశ్వర్య తన దినచర్య గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "సాధారణంగా అందరికీ రోజుకు 24 గంటలుంటే, నేను మాత్రం 48 గంటల పనిని అందులో పూర్తి చేయాల్సి ఉంటుంది" అని ఆమె గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. తన రోజు ప్రతిరోజూ ఉదయం 5:30 గంటలకే మొదలవుతుందని చెప్పారు. ఇంత బిజీ షెడ్యూల్‌లోనూ ఆమె అందం ఎలా మెరిసిపోతుందని చాలామంది ఆశ్చర్యపోతుంటారు. అయితే, దీని వెనుక పెద్దగా ఖరీదైన ఉత్పత్తులు గానీ, సుదీర్ఘమైన స్కిన్‌కేర్ రొటీన్లు గానీ లేవని ఐశ్వర్య స్పష్టం చేశారు. "ప్రతి మహిళలాగే నేనూ సమయంతో పోటీ పడుతుంటాను. నా దృష్టిలో అందంగా కనిపించడానికి ముఖ్యమైనవి రెండే. ఒకటి శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవడం, రెండోది పరిశుభ్రంగా ఉండటం" అని ఆమె వివరించారు. ఈ రెండూ పాటిస్తే చర్మం దానంతట అదే ఆరోగ్యంగా కనిపిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. దీంతో పాటు, మాయిశ్చరైజింగ్ తన జీవితంలో ఒక భాగమైపోయిందని ఐశ్వర్య తెలిపారు. "సినిమా రంగంలోకి అడుగుపెట్టిన తొలినాళ్ల నుంచే మాయిశ్చరైజింగ్ చేయడం అలవాటైంది. అది ఇప్పుడు నా దినచర్యలో సహజమైన భాగం. రోజు మొదట్లో, ముగింపులో తప్పనిసరిగా మాయిశ్చరైజర్ వాడతాను" అని ఆమె పేర్కొన్నారు. 52 ఏళ్ల వయసులో కూడా ఐశ్వర్య తనదైన శైలిలో అందానికి కొత్త నిర్వచనం ఇస్తున్నారు. సింప్లిసిటీ, స్వీయ సంరక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే వయసుతో సంబంధం లేకుండా ప్రకాశవంతంగా కనిపించవచ్చని ఆమె నిరూపిస్తున్నారు.

# గోండు గిరిజన మహిళగా రష్మిక మందన్నా..

కన్నడ హీరోయిన్ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం మైసా ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట రౌండప్ చేస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. రష్మిక మందన్నా టీం అధికారికంగా షూటింగ్ మొదలుపెట్టేసినట్టు తాజాగా వార్త తెరపైకి వచ్చింది. కేరళలోని అథిరప్పిల్లీలో అధికారికంగా నేడు షూటింగ్ మొదలైనట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. అంతేకాదు ఈ చిత్రంలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందట. ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇదివరకెన్నడూ కనిపించని నయా అవతార్‌లో మెస్మరైజ్ చేయబోతున్నట్టు ఫస్ట్ లుక్ హింట్ ఇచ్చేస్తుంది. మైసా సినిమాతో డైరెక్టర్‌గా పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ఈ డెబ్యూ డైరెక్టర్ ఇటీవలే మైసా నుంచి రష్మిక మందన్నా అగ్రెసివ్ లుక్ లాంచ్ చేసి హైప్ క్రియేట్ చేస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పుష్ప ఫ్రాంచైజీలో శ్రీవల్లిగా డీగ్లామరస్ రోల్‌లో ఇరగదీసిన రష్మిక మందన్నా మరి గోండు గిరిజన మహిళగా మైసా సినిమాలో ఎలా మెప్పించబోతున్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. రష్మిక మందన్నా సినిమాలో తారక్ పొన్నప్ప నటించడం ఇది రెండోసారి. ఈ మూవీకి ప్రభాస్ కల్కి 2898 ఏడీ ప్రాజెక్ట్‌కు పనిచేసిన ఆండీ లాంగ్ గ్యుయెన్ స్టంట్ మాస్టర్‌గా పని చేస్తున్నాడని సమాచారం.




# కొత్త సినిమా షురూ

చాందినీ చౌదరి, సుశాంత్ యాష్కీ ప్రధాన పాత్రధారులుగా, వికాస్ దర్శకత్వంలో సృజన గోపాల్ నిర్మిస్తున్న చిత్రం ఆదివారం హైదరాబాద్‌లో మొదలైంది. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు, నటుడు తరుణ్‌భాస్కర్ క్లాప్ కొట్టి చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందించారు. నిర్మాత మాట్లాడుతూ 'సైన్స్ ఫిక్షన్‌తో కూడిన డార్క్ కామెడీ జానర్‌లో ఈ సినిమా రూపొందిస్తున్నాం. ఇందులో సూపర్ నాచురల్ ఎలిమెంట్స్ కూడా ఉంటాయి. ఆడియన్స్‌కి కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే కథ ఇది. ఈ సినిమా ద్వారా ఎవరూ ఊహించని ఓ సూపర్‌హీరోని పరిచయం చేస్తున్నాం. ఈ నెల చివరి వారం నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం.' అని తెలిపారు. జీవన్‌కుమార్, అజయ్ ఘోష్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జితిన్, సంగీతం: పవన్, నిర్మాణం: సహచారి క్రియేషన్స్.

# నాని తల్లిగా సోనాలి కులకర్ణి.. ది ప్యారడైజ్ టీం కొత్త వార్త ఇదే..!




దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని నటిస్తోన్న చిత్రం ది ప్యారడైజ్ ఈ చిత్రంలో మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఇప్పటికే విడుదల చేసిన లుక్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రం నుంచి ఆసక్తికర అప్‌డేట్‌తో అభిమానుల్లో జోష్ నింపుతున్నాడు నాని. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుందని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మేకర్స్ అధికారికంగా బర్త్ డే విషెస్ తెలియజేస్తూ స్పెషల్ విషెస్ తెలియజేశారు. ఈ చిత్రంలో సోనాలి కులకర్ణి నాని తల్లిగా కనిపించనుంది. రా స్టేట్‌మెంట్ గ్లింప్స్‌లో లో ఆమె వాయిస్ ఇంటర్‌నెట్‌లో సంచలనం సృష్టించింది. సినిమాలో ఆమె నటన సెన్సేషన్ సృష్టించడం ఖాయం.. అంటూ మేకర్స్ షేర్ చేసిన పోస్టర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది.పూణేకు చెందిన సోనాలి కులకర్ణి తెలుగులో నటిస్తోన్న తొలి సినిమా ఇదే. మరాఠీ, హిందీ, గుజరాతీ, ఇంగ్లీష్, ఇటాలియన్ భాషల్లో పలు సినిమాలు చేసింది సోనాలి కులకర్ణి. మరి శ్రీకాంత్ ఓదెల ఈ సీనియర్ నటిని సిల్వర్ స్క్రీన్‌పై ఎలా చూపించబోతున్నాడన్నది ఆసక్తికరంగా మారింది.ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. కిల్ యాక్టర్ రాఘవ ఈ సినిమాలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.